TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక


# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 89 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, ఫిబ్రవరి 29, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది



- వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం
- వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

6



# ఇస్రో లాంచ్‌ప్యాడ్‌కు.. మోడీ శంకుస్థాపన

## శాస్త్రవేత్తలను డిఎంకె గౌరవించడం లేదని ఆగ్రహం

**చెన్నై, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

తమిళనాడులోని తూత్కుకుడి జిల్లా కులశేఖర పట్టణంలో ఇస్రో లాంచ్ ప్యాడ్ కు ప్రధాని నరేంద్ర మోదీ బుధవారంనాడు శంకుస్థాపన చేశారు. అయితే, అనూహ్యంగా ఈ శంకుస్థాపన కార్యక్రమం కోసం డీఎంకే ప్రభుత్వం ఇచ్చిన 'ఇస్రో' యాడ్ తీవ్ర దుమారం రేపింది. ప్రధాని మోదీ సహా, బీజేపీ నేతలు డీఎంకేను తప్పుపట్టగా, తూత్తుకుడి ఎంపీ కనిమొళి సొంత పార్టీని సమర్ధించారు. ఇస్రో సెకెండ్ ల్యాంచ్ ప్యాడ్ శంకుస్థాపన సందర్భంగా తమిళనాడు పశుసంవర్ధక శాఖ మంత్రి అనితా రాధాకృష్ణన్ స్థానిక పత్రికలకు ప్రకటన ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి మోదీ, తమిళనాడు సీఎం స్టాలిన్, ఇతర డీఎంకే నేతలతో పాటు చైనా జాతీయ జెండాతో ఉన్న రాకెట్ కనిపించడంతో దుమారం రేగింది. దీనిపై బీజేపీ చీఫ్ అన్నామలై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే నిబద్ధత, దేశ సౌరభౌమత్యం విస్మరణను ఇది తలపిస్తోందని, గత తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు డీఎంకే ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం అధికార డీఎంకేపై నిప్పులు చెరిగారు. డీఎంకే పనిచేయకపోవడమే కాకుండా తప్పుడు క్రెడిట్ ఆపాదించుకుంటోందని, కేంద్రం పథకాలపై వాళ్ల స్టిక్కర్లు అంటించుకున్నారని, ఇస్రో లాంచ్‌ప్యాడ్‌పై చైనా స్టిక్కర్ అంటించి క్రెడిట్ వారికి ఆపాదిస్తున్నారని విమర్శించారు. అంతరిక్ష రంగంలో భారతదేశ ప్రగతిని అంగీకరించేందుకు వాళ్లు (డీఎంకే) సిద్ధంగా లేదన్నారు. అంతరిక్ష రంగంలో భారత విజయాలను ప్రపంచానికి చాటేందుకు ఇష్టపడటం లేదని, మన శాస్త్రవేత్తలను, మన అంతరిక్ష కేంద్రాన్ని కూడా విమర్శిస్తున్నారని తప్పుపట్టారు. వాళ్లు చేసిన తప్పదాలకు శిక్ష విధించే సరైన సమయం ఇదేనని అన్నారు. చైనా రాకెట్ యాడ్‌పై మోదీ వ్యాఖ్యలను డీఎంకే ఎంపీ కె.కనిమొళి తిప్పికొట్టారు. యాడ్ ఫోటోలో ఆర్ట్ వర్క్ చేసిన వ్యక్తి ఎవరో తనకు తెలిదని అన్నారు. చైనాను శత్రుదేశంగా భారత్ ప్రకటించినట్టు తాను అనుకోవడం లేదని చెప్పారు. 'మన ప్రధాని చైనా ప్రధానిని ఆహ్వానించాను. కలిసి మహాబలిపురం వెళ్లారు. నిజాన్ని ఒప్పుకోవడానికి మీరు (ప్రధాని) సిద్ధంగా లేనందునే సమస్యను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మీరు చేస్తున్నారు' అని కనిమొళి వ్యాఖ్యానించారు.




# ప్రత్యేకహోదాతోనే.. ఎపికి మనుగడ



- తిరుపతిలో మార్చి1 కాంగ్రెస్ డిక్లరేషన్ సభ
- మీడియా సమావేశంలో వెల్లడించిన షర్మిల

**విజయవాడ, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

అనంతపురం సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఒక అద్భుత పథకం ప్రకటించారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. అది రూ.5 వేల రూపాయలు అర్హులైన మహిళలకు అందే పథకమని చెప్పారు. ఆ ఇంటి మహిళ అకౌంట్ లోనే డబ్బు క్రెడిట్ అవుతుందని అన్నారు. ఇందిరమ్మ అభయం అనే ఈ పథకం ద్వారా డబ్బు ఇంటిని బాగా చూసుకునే మహిళలకే దక్కుతాయని చెప్పారు. అందుకే ఆ సొమ్మును వారి చేతుల్లోనే పెడుతున్నాం. రాజశేఖరరెడ్డి ఒక చేత్తో సంక్షేమం, ఒక చేత్తో అభివృద్ధి అందించారు కనుకనే అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. ఏపీ కాంగ్రెస్ కార్యాలయంలో వైఎస్ షర్మిల విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రత్యేక హోదా డిక్లరేషన్ 1న జరిగే తిరుపతి సభలో ప్రకటించనున్నాం. ప్రత్యేక హోదా అంశాన్ని అందరూ అధికారం కోసమే వాడుకున్నారు. మోదీ పదేళ్ళు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన అదే తిరుపతి లోని అదే మైదానంలో మేం డిక్లరేషన్ ఇస్తున్నాం. ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలో విఫలం అయ్యారు కాబట్టి రాష్ట్రానికి ఏమీ రాలేదు. ఆంధ్ర ప్రజల హక్కు ప్రత్యేక హోదా.. గత ఎన్నికల్లో 1.18 శాతం ఓటు షేరు ఉన్నా.. ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది కనుకనే నేను చేరాను. ఆ మూడు పార్టీలు అధికారంలో ఉన్నంత కాలం ప్రత్యేక హోదా రాదు. ప్రత్యేక హోదా, పోలవరం, కడప స్టీలు, విశాఖ ఉక్కు, రాజధాని కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి. ఏపీకి బీజేపీ ఒక్క మేలు కూడా చేయలేదు. రాష్ట్రంలో పాలకపక్షం, ప్రతిపక్షం మోదీకి ఊడిగం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలను మోదీకి బానిసలను చేస్తున్నారు. ఉత్తరాఖండ్ లో ప్రత్యేక హోదా కారణంగా 2000 పరిశ్రమలు వచ్చాయి. 972 కిలోమీటర్ల సముద్ర తీరం ఉన్న మన రాష్ట్రంలో పది పరిశ్రమలు కూడా రాలేదు. ఇలాగే కొనసాగితే యువతే లేని రాష్ట్రంగా మన రాష్ట్రం తయారవుతుంది. ఏపీపీఎస్సీ ద్వారా మూడు వేలు కూడా లేవు. ఏపీలో ప్రత్యేక హోదా ఊసే లేకుండా పోయింది. ప్రత్యేక హోదా కోసం మూకుమ్మడి రాజీనామాలు చేద్దాం అన్నారు.. ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.

# వీరంకినాయుడుపాలెంలో.. అక్రమ మైనింగ్

- విచారణలో ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు
- రెండు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

గుంటూరు జిల్లాలోని వీరంకినాయుడుపాలెంలో అక్రమ మైనింగ్ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎం.ప్రభుదాస్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. రెండెకరాల వరకే అనుమతి తీసుకున్నారని.. కానీ, 60 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి అక్రమ మైనింగ్ చేస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. డీకే పట్టా భూముల్లో మైనింగ్ ఎలా చేస్తారని.. ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు పట్టించు కోవట్లేదని ధర్మాసనం ప్రశ్నించింది. రెండు వారాల్లో స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని గనుల శాఖను ఆదేశించింది. అయితే, 2 వారాల సమయం సరిపోదని న్యాయవాది తెలపగా.. ఏదైనా గ్రహానికి వెళ్లి రిపోర్ట్ తీసుకుని రావాలా.? అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసింది. మైనింగ్ శాఖ ఇచ్చే నివేదకలో తేడాలు ఉండొద్దని స్పష్టం చేసింది. ఒకవేళ, అదే జరిగితే న్యాయాధికారితో విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. అవసరమైతే గనుల శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా అధికారిని కోర్టుకు పిలుస్తామని తెలిపింది. తప్పని తేలితే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అటు, విశాఖ జిల్లా భీమిలి సాగర తీరంలోని సీఆర్ జడ్ నిర్మాణాలపైనా హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్ జడ్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ పిటిషన్ దాఖలు చేశారు. బీచ్ వద్ద శాశ్వత నిర్మాణాలు చేస్తున్నారని ఆయన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ పిల్ పై విచారించిన ఉన్నత న్యాయస్థానం ఆ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నిర్మాణ స్థలంలో ఉన్న యంత్రాలను సీజ్ చేయాలని సూచించింది. తమ ఆదేశానుసారం తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని సంబంధిత శాఖకు ఆదేశాలు జారీ చేసింది. కాగా, భీమిలి పరిధిలో సాగర తీరానికి సమీపంలో జరుగుతున్న నిర్మాణాల అంశం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. నిబంధనలేవీ పాటించడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అయితే, గత కొద్ది రోజుల క్రితం ఈ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. అయినా, పనులు మాత్రం ఆగకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పిటిషన్ వేయగా.. విచారించిన న్యాయస్థానం చర్యలు చేపట్టాలని ఆదేశాలిచ్చింది. మరోవైపు, రుషికొండపై తవ్వకాలు, భవన నిర్మాణాలు, గ్రావెల్ తరలింపుపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ పిటిషన్ ను జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ దాఖలు చేశారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖకు నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వ తరఫు న్యాయవాది 2 వారాల గడువు కోరారు. ఇప్పటికే పిటిషనర్ ఎన్జీటీకి వెళ్లగా డిస్మిస్ చేశారని ఈ సందర్భంగా ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేసింది.







తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కాంగ్రెస్ హాట్ సీటుగా ఖమ్మం

**ఖమ్మం, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది. అయితే అదిష్టానం ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరికొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహిరంగంగా కోరుతున్నారు. ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది. మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడ్తున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి

కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేందప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేయడంతో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీపీఐ జాతీయ నేతలు చర్చించినట్టు సమాచారం. రాష్ట్రంలో తమకు పట్టున్న ఐదు ఆప్షన్లను కామ్రేడ్లు ముందుకు తెస్తున్నారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ, భువనగిరి, పెద్దపల్లి స్థానాల్లో ఏదో ఒకటి కేటాయించాలని కోరుతున్నారు. ఇటీవల కొత్తగూడెం అసెంబ్లీ సీటును గెల్చుకోవడంతో పాటు సంస్థాగతం గా బలంగా ఉన్న ఖమ్మం పార్లమెంట్? స్థానం వైపే సీపీఐ మొగ్గుచూపుతోంది. 2014 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు పెట్టుకోగా, ఖమ్మం సీటును సీపీఐకి ఇచ్చారు. ఆ పార్టీకి అప్పుడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న కె.నారాయణ ఖమ్మం లోక్‌సభ సెగ్మెంట్ నుంచి పోటీ చేసి మూడో స్థానంలో నిలిచారు. మళ్లీ ఇప్పుడు తమకే కేటాయించాలని సీపీఐ కోరుతోంది. 2014 ఎన్నికల్లో వైసీపీకి సీపీఎం మద్దతివ్వగా, అప్పుడు వైసీపీ తరపున పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలిచారు. ఇప్పుడు ఆయన కాంగ్రెస్‌లో ఉండగా, సొంత తమ్ముడు ప్రసాద్ రెడ్డికి టికెట్ ఇప్పించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. మొత్తంగా ఇప్పుడు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.

## మేడిగడ్డకు కెసిఆర్ కూడా వెళ్లాలి

- కుంగిన తీరుపై ప్రజలకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచన

**హైదరాబాద్, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

భారాస నేతల మేడిగడ్డ బ్యారేజీ పర్యటనను స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఇంత భారీగా అవినీతి చేసి కూడా మేడిగడ్డకు వెళ్తామంటున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ జలసౌధలో ఆయన మాట్లాడారు. 'భారాస నేతల మేడిగడ్డ పర్యటనకు సహకరించాలని అధికారులను ఆదేశించాం. వారి తీరు 'ఉల్టా చోర్..' సామెతను గుర్తు చేస్తోంది. భారాస మేడిగడ్డ పర్యటనకు కేసీఆర్ సైతం వెళ్లాలి. కుంగిన ఆనకట్ట సాక్షిగా రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టవద్దని నిపుణుల కమిటీ సూచించింది. కాళేశ్వరం రూపంలో రాష్ట్రంపై మోయలేని భారం మోపారు. స్వతంత్ర భారతంలో ఇంత భారీ అవినీతి గతంలో ఎన్నడూ జరగలేదు. ప్రాజెక్టుల విషయంలో భారాస సర్కారు అవినీతిని కాగ్ ఎండగట్టింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కూడా వివరించింది' అని చెప్పారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం చేసిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఇంకా ప్రాజెక్టులు పూర్తి కావడానికి లక్షాల 47 వేల కోట్లు కావాలన్నారు ఉత్తమ్. కాళేశ్వరంలో 25వేల కోట్లు పనులు ఎలాంటి డీపీఆర్ లు లేకుండా అలాట్ చేశారని అన్నారు. గత ప్రభుత్వంలో 94 వేల కోట్ల రూపాయలు కాళేశ్వరం కోసం ఖర్చు చేసి ఐదేళ్లలో 160 టీఎంసీల నీళ్లను మాత్రమే లిఫ్ట్ చేశారని చెప్పారు. ఇందులో ఇరిగేషన్ కోసం వినియోగించింది కేవలం 65 టీఎంసీలే అన్నారు. బీఆర్ ఎస్ తన తప్పును కప్పి పుచ్చుకునేందుకే జిమ్మిక్కులు చేస్తుందన్నారు. మేడిగడ్డపై నిజాలు చెప్పకుండా తప్పుడు ప్రచారం చేస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డలో పర్యటిస్తామంటున్నారు.. బీఆర్ ఎస్ అవినీతికి ప్రాజెక్టు ఎలా బలైందో చూసి రావాలని మేం స్వాగతిస్తున్నామన్నారు. తంత్ర భారతంతో ఇంత అవినీతి ఎప్పుడూ జరగలేదన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు ప్రాజెక్టులు డ్యామేజ్ అయ్యాయని.. ఆ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సాధ్యం కాదని.. మేడిగడ్డ సాక్షిగా ప్రజలకు బీఆర్ ఎస్ నేతలు క్షమాపణలు చెప్పాలన్నారు.

## కర్నాటక విధానసౌధలో పాక్ అనుకూల నినాదాలు

- నిజమని తేలితే చర్య తీసుకుంటామన్న సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

కర్ణాటక రాజ్యసభ ఎన్నికల ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే కొందరు పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేశారంటూ బీజేపీ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. బీజేపీ ఆరోపణలు నిజమని తేలితే ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నుంచి రిపోర్ట్ రావాల్సి ఉందని, దేశ వ్యతిరేక నినాదాలు చేయడం వాస్తవమని అందులో తేలితే ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎలాంటి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. బెంగళూరు సిటీ పోలీసులు మంగళవారం రాత్రి సుమోటో కేసు కూడా నమోదు చేసిన నేపథ్యంలో సిద్ధరామయ్య తాజా ప్రకటన ప్రాధాన్యత సంతరిం చుకుంది. కాగా, విధానసౌధలో కాంగ్రెస్ మద్దతుదారులు పాకిస్థాన్ జిందాబాద్ నినాదాలు చేశారని ఆరోపిస్తూ కర్ణాటక అసెంబ్లీ వెలుపల బీజేపీ మద్దతుదారులు నిరసనకు దిగారు. పాక్ అనూకూల నినాదాల ఘటనపై విధాన సౌధ పోలీస్ స్టేషన్‌లో కూడా బీజేపీ ఫిర్యాదు చేసింది. దీనిపై రాష్ట్ర హోం మంత్రి జి.పరమేశ్వర స్పందిస్తూ, టీవీ ఛానెల్స్ నుంచి వీడియో ఫుటేజ్‌ను పోలీసులు సేకరించారని, తదుపరి విచారణ కోసం దానిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపామని చెప్పారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నాసిర్ హుసేన్ విజయం సాధించినట్టు అధికారులు ప్రకటించగానే విధానసౌధలో నాసిర్ వెనుకనే ఉన్న ఓ వ్యక్తి పాకిస్థాన్ అనుకూల నినాదాలు చేసినట్టు బీజేపీ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను హుసేన్ ఖండించారు. తన అనుచరులు నాసిర్ సాబ్ జిందాబాద్ అనే నినాదాలు మాత్రమే చేశారని చెప్పారు. పాక్ అనుకూల నినాదాల విషయంపై నేను ఇంటికి వెళ్తుండగా ఒక మీడియా సంస్థ నాకు ఫోన్ చేసి అడిగింది. జనం మధ్యలో నేను ఉన్నాను. అలాంటి నినాదాలు ఏవీ నేను వినలేదు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తారు' అని హుసేన్ తెలిపారు.

## ప్రకాశం జిల్లా సిద్ధం సభ వాయిదా

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రకాశం జిల్లాలో వైఎస్‌ఆర్‌సీపీ నిర్వహించాలనుకున్న ఆఖరి సిద్ధం సభను ఆ పార్టీ వాయిదా వేసుకుంది. మార్చి రెండో తేదీన నిర్వహించాలనుకున్నారు. కానీ పదో తేదీకి వాయిదా వేస్తూ తాజా నిర్ణయం తీసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అపాయింట్‌మెంట్ కోసం సీఎం జగన్ ప్రయత్నిస్తున్నారు. అపాయింట్‌మెంట్ లభించే అవకాశం ఉండటంతో సభను వాయిదా వేసుకున్న యట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే సీఎం జగన్మోహన్ రెడ్డి ఓ సారి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. అప్పట్లో చంద్రబాబు కూడా ఢిల్లీ వెళ్లి బీజేపీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. తర్వాత బీజేపీతో పొత్తుల అంశంపై ఏపీలో విస్తృత ప్రచారం జరిగింది. అయితే ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. టీడీపీ ఎన్డీఏలో చేరుతుందన్న ప్రచారం జరుగుతోంది. కానీ ఏ విషయం ఖరారు కావడం లేదు. మొదటి జాబితాను టీడీపీ,జనసేన కలిసి ప్రకటించాయి. కానీ ఎంపీ అభ్యర్థుల ను మాత్రం ఖరారు చేయలేదు. టీడీపీని ఎన్డీఏలో చేర్చుకోవద్దని సీఎం జగన్ లాబీయింగ్ చేస్తున్నారని రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తాము బీజేపీకి బయట నుంచి పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారని అంటున్నారు. ఎన్డీఏ కూటమిలో టీడీపీ చేరితే తాము మద్దతివ్వలేని పరిస్థితులు వస్తాయని వైసీపీ వర్గాలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. లోక్‌సభ సీట్లు ఎన్ని అన్న సంగతిని పక్కన పెడితే.. వైసీపీకి రాజ్యసభలో పదకొండు మంది సభ్యులుఉన్నారు.

## ఇండియా కూటమి బలపడుతుంది

- బిజెపికి ఇక నూకలు చెల్లినట్లే
- ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన మోడీ
- కాంగ్రెస్ నేత మల్లు రవి

**హైదరాబాద్, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

కేంద్రంలో మోడీకి వ్యతిరేకంగా మిషన్ మొదలయ్యిందని...ఇక బిజెపి ఆటలు సాగవని కాంగ్రెస్ సీనియన్ నేత మల్లు రవి అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మోడీకి ప్రజలు గుణపాఠం చెప్పడం ఎంతో దూరం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. బిజెపి దేశానికే కాదు... రాష్ట్రాలకు కూడా ఏమీ చేయలేదని ప్రజలు కూడా గుర్తించారని అన్నారు. అలాంటి బిజెపిని ఎంత త్వరగా సాగనంపితే అంతమంచిదని అన్నారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం గతంలో ఎప్పుడూ ఇంతగా జరగలేదన్నారు. తమ స్వార్థం కోసం బిజెపి ఎంతటి చర్యలకైనా దిగుతోందన్నారు. విపక్షాలు లక్ష్యంగా చేస్తున్న ఈ చర్యలను ప్రజలు గమనించారని అన్నారు. ప్రజలు అంత అమాయకులు కాదుకదా అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళారీలను బాగు చేయడం మినహా ప్రజలకు చేసింది శూన్యమని విమర్శించారు. ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పథకం ఏదో చెప్పాలని బీజేపీకి సవాల్ విసిరారు. ఆదానీ, అంబానీలకు దోచిపెడుతున్న తీరు వల్ల దేశ అర్థిక వ్యవస్థ దిగజారిందన్నారు. ఢిల్లీలోని బీజేపీ సర్కారును గద్దె దింపే కార్యక్రమం మొదలైందని మల్లురవి వ్యాఖ్యానించారు. ఇండియా కూటమికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బీజేపీ కుట్రలు పన్నుతున్నదని మండిపడ్డారు. అన్ని పార్టీలు కలసి ముందుకు వస్తున్నాయని, విభేదాల సృష్టించి పబ్బం గడుపుకోవాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని అన్నారు. బిజెపి పునాదులు కదులుతున్నాయని అన్నారు. అభివృద్ధికి సహకారం అందించవలసిందిగా కేంద్రంలోని బీజేపీని రాష్ట్రాలు అభ్యర్థిస్తున్నా పట్టింపు లేదు. జిఎస్టీ భారాలను పట్టించుకోవడం లేదు. అలాగే బిజెపికి రాష్ట్రాలను అభివృద్ధి చేయాలన్న కాంక్ష లేదన్నారు. ఈ నేపథ్యంలో తాము మొదలెట్టిన ప్రత్యామ్నాయ ప్రయత్నం విజయవంతం అవుతుందన్నారు. రాహుల్ నాయకత్వంలో ప్రత్యామ్నాయ వేదిక అయిన ఇండియా కూటమిని ఏర్పాటు చేసి మోడీని గద్దె దించేందుకు సమరశంఖం పూరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా గొంతు కలుపుతున్న అన్ని రాష్ట్రాలు కూడా ఇప్పుడు ఏకం అయ్యాయని అన్నారు. నరేంద్ర మోదీ వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించడానికి అందరూ అర్హులేనని ఇతరులకు అభ్యంతరాలు లేవని అన్నారు. బీజేపీనే మళ్లీ అధికారం లోకి వస్తే పరిస్థితి ఏమిటన్నదే ఇప్పుడు అందరిలోనూ చర్చగా మారిందన్నారు. బిజెపికి అంత సీన్ లేదని రానున్న రోజుల్లో మరింత స్పష్టత రాగలదని కాంగ్రెస్ నేత అన్నారు. అందుకే ఇప్పుడు ప్రతి ఒక్కరూ కూటమి వైపు చూస్తున్నారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలకు అందాలన్నది తమ ఆకాంక్ష అని తెలిపారు.

## నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవం

- రామన్ ఎఫెక్ట్‌కు గుర్తుగా ఏటా సైన్స్ దినోత్సవం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

ఏటా ఫిబ్రవరి 28ను జాతీయ విజ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భారతదేశం 1986లో ఈ రోజును జాతీయ విజ్ఞాన దినంగా అంగీకరించింది. చంద్రశేఖర్ వెంకటరామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న రోజైన ఫిబ్రవరి 28 (1928) జ్ఞాపకార్థం జాతీయ విజ్ఞాన దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ ప్రభావం ఏంటంటే.. సముద్రపు నీటిపై సూర్యకాంతి పడినప్పుడు ఆ కాంతిలోని నీలం రంగు ఎక్కువగా పరిక్షేపం చెంది మన కంటికి చేరడం వల్లనే సముద్రం నీలంగా కనిపిస్తుందని సి.వి.రామన్ సిద్ధాంతీకరించాడు. ఇలా ద్రవాలపై పడిన కాంతి కిరణాలు ఎలా పరిక్షేపం చెందుతాయో తెలిపే పరిశోధన ఫలితాన్నే రామన్ ప్రభావం అంటారు. కాంతి కిరణాలు ఒక ద్రవ పదార్థంపై పడినప్పుడు ఆ కాంతి పరిక్షేపం చెందుతుంది. అంటే కాంతి కిరణాల్లోని ఫోటాన్ కణాలు, ద్రవ పదార్థాల పరమాణువులపై పడి పరిక్షేపం చెందుతాయి. చాలా ఫోటాన్లు పడేటప్పటి పౌనఃపున్యంలోనే చెదిరిపోతే, కొన్ని ఫోటాన్లు మాత్రం అంతకు తక్కువ పౌనఃపున్యంతో పరిక్షేపం చెందుతాయి. అంటే పడిన కాంతిలో కొంత భాగం మాత్రం వేరే పౌనఃపున్యంతో చెదురుతుంది. ఇదే రామన్ ఎఫెక్ట్. దీన్ని కనుగొన్నందుకు ఆయన 1930లో నోబెల్ బహుమతిని అందుకున్నారు. అందుకు జ్ఞాపకంగా, గౌరవంగా ఉండేందుకు జాతీన విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకుంటాం.

## ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవాలి !

కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. ప్రతిదానికి కేంద్రం సాయాం చేయాలని దేబురిస్తున్నాయి. అదేపనిగా అప్పులు చేస్తూ ప్రజలపై భారం మోపుతున్నాయి. తెలంగాణనే తీసుకుంటే 75వేల కోట్లు వడ్డీలు కట్టాల్సి వస్తోందని సిఎం రేవంత్ రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు చూస్తే గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతగా పెరిగాయో గమనించవచ్చు. ప్రభుత్వ నిర్వహణ అంటే కేవలం అప్పులు చేసి, ప్రజలకు నగదు బదిలీ చేయడం అని జగన్ నిరూపించారు. రాష్ట్రాలన్ని ఇలా దివాళా దిశగా ఉన్నాయి. ఎక్కడా అభివృద్ధి కన్నా ఓట్లు రాబట్టే పథకాలే సాగుతున్నాయి. ఇందుకు ఏ రాష్ట్రం కూడా మినహాయింపు కాదు. అభివృద్ధి పక్కకు పోయింది. తెలంగాణలో కాళేశ్వరంపై తప్పులు ఒప్పుకోకుండా బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగుతోంది. ఏ పథకం తీసుకున్నా అవినీతి కనిపిస్తోంది. నోరుంది కదాని బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విపరీత వ్యాఖ్యలు,ఆరోపణలు జుగుప్స కలిగిస్తున్నాయి. ఇకపోతే కేంద్రంలో మోడీ ద్వయం రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని చేస్తున్న విన్యాసం చూపరులకు విసుగు తెప్పిస్తోంది. అయితే మోడీని ప్రశ్నించే ముందు తమ రాష్ట్రాల్లో తాము ఎంత సచ్ఛీలంగా పాలన చేస్తున్నామో ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు గమనించాలి. ప్రజలు చేస్తున్నవిమర్శలకు సమాధానం చెప్పాలి. అలాగని కేంద్రం అధికార దుర్వినియోగాన్ని తప్పు పట్టకుండా ఉండలేం. కేంద్రం చేస్తున్న దుర్వినియోగాన్ని, దుర్మార్గాలను ఎండగట్టాల్సిందే. ఇకపోతే ఆదానీ కుంభకోణాలపై, మోసాలపై చలనం లేని బిజెపి ప్రభుత్వం..సిసోడియా విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శించింది. నిజానికి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు కేవలం కక్షసాధింపు వ్యవహారంగా కనిపిస్తోంది. ఎంతమంది అవినీతికి పాల్పడ్డారో వారందరినీ ఒకే గాటన కట్టివుంటే బాగుండేది. రాజకీయ అవినీతిని, కార్పోరేట్ మోసాలను అరికట్టే విషయంలో ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ మోడీ మాత్రం విమర్శలను పట్టించుకోవడం లేదు. ప్రజాస్వామ్యాన్ని పట్టించు కోవడం లేదు. రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని ఎంతకాలం ఇలా ముందుకు వెళతారన్నది చూడాలి. సిబిఐ, ఐటి, ఇడి దాడులపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోవడం లేదు. ఆయా రాష్ట్రాల్లో చిచ్చు పెట్టి అధికారాన్ని చేజిక్కించు కుంటున్న తీరు కాంగ్రెస్ పాలనకన్నా దారుణంగా ఉంది. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన ఘనత కాంగ్రెస్ దయితే..అంతకుమించిన దారుణాలను ఇప్పుడు మోడీ అనుసరిస్తున్నారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టే ఇలాంటి చర్యలు సమర్థనీయం కాదు. ప్రజల సమస్యలను ప్రధానంగా పరిష్కరిస్తూనే...అవినీతి నేతలను బొక్కలో తోయాల్సిందే. రాజ్యాంగ సంస్థలు అందరి విషయంలో సమన్యాయంతో వ్యవహరించాల్సిన బాధ్యత వుంది. భారత ప్రజాస్వామ్యం పదికాలాలపాటు పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే రాజ్యాంగ వ్యవస్థలు పటిష్టంగా పనిచేయాలి. నిష్పాక్షి కంగా నిర్ణయాలు తీసుకోవాలి. అధికారంలో ఉన్న సమయంలో అధికార పార్టీకి కొమ్ముకాసే విధంగా ఉండరాదు. ఇది ఒక్క కేంద్రం విషయంలో మాత్రమే జరగడం లేదు. రాష్ట్రాల్లో నూ ఇలాగే వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నారు. కేంద్రాన్ని విమర్శిస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కూడా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. కేంద్రంలో అధికారంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉంటే అవి రాజకీయ జోక్యంతో రాజ్యాంగ సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుంటు న్నాయి. అందుకే రాజ్యాంగ సంస్కరణలు రావాలని కొందరు మేధావులు కోరు కుంటున్నారు. ప్రధానంగా వివిధ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం,ప్రణాళికా సంఘం అంటే నీతి ఆయోగ్, యూనియన్ పబ్లిక్ సర్వీస్కమిషన్, కంప్ట్రోలర్ అండ్ ఆడిట్జనరల్ వంటి అనేక సంస్థలు జవాబు దారీగా ఉండేలా పటిష్ట రాజ్యాంగం అవసరం. దేశ సమాఖ్య విధానంలో సహకార స్ఫూర్తిని పెంపొందించాల్సిన కేంద్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. భారత రాజ్యాంగ సంస్థల పట్ల విశ్వసనీయత పెరగాలి. అవి తీసుకునే నిర్ణయాలు ఏకపక్షంగా ఉండకుండా చూసుకోవాలి. అందుకు దేశవ్యాప్తంగా చర్చచేయాలి. రాజ్యాంగాన్ని అడ్డం పెట్టుకుని స్వారీ చేసే పాలకుల తీరు మారాలి. ఇలాంటి పాలకులు వస్తారని బహుశా రాజ్యాంగ రచన చేసిన వారు ఊహించ ఉండరు. అందువల్ల వ్యవస్థలను బలోపేతం చేస్తూ..రాజకీయజోక్యం లేని పాలనా సంస్థలను రూపొందించుకోవాలి. కేంద్రంలో లేదా రాష్ట్రంలో అధికరాంలో ఉన్న పార్టీలు తమ అవసరాలకు వాటిని దుర్వినియోగం చేసే విధానాలకు చెక్ పెట్టాల్సిన అసవరం ఏర్పడింది. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే పాలకులు స్వారీ చేస్తారని ప్రజలు గుర్తించాలి. ఇలా ప్రజలు నిద్రలో ఉన్నంత కాలం పాలకుల తమ విధానాలనే రుద్దుతారు. తాము చేసిందే కరెక్ట్ అని చెబుతారు. దీనిని అడ్డుకోవడం అన్నది ప్రజలు తమ కర్తవ్యంగా గుర్తించాలి. తాము అప్పగించిన అధికారం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి. ఎన్నికల వేళ ఇలాంటి అనర్థాలపై ప్రజలు చర్చించాలి. రాజ్యాంగ వ్యవస్థల పనితీరు, పాలకుల పనితీరు, అవినీతి పాలనలపై చర్చించాలి. ఎవరు అవినీతికి పాల్పడినా క్షమించరాదు. అందుకు అనుగుణంగా కార్యక్రమాలను ప్రజలే రచించాలి. మేధావులు కూడా మౌనంగా ఉండరాదు. రాజ్యాంగ పరిరక్షణతో పాలకుల అవినీతి, అక్రమాలపై మేధావులు గొంతెత్తాలి. నిరంతరం ప్రజలను జాగరూకత పర్చాలి. సెమినార్లు నిర్వహించాలి. చర్చాగోష్టులు చేయాలి. పాలకుల అవినీతి, అక్రమాలపై గొంతెత్తి నిలదీయాలి. అప్పుడే దేశంలో ప్రజాస్వామ్యం బలపడగలదు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । ఫిబ్రవరి । 29 । 2024



## బిజెపి ప్రజా సంకల్ప పోరుయాత్ర





**డోన్, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి, ప్రజా పోరు యాత్ర రాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు బిజెపి డోన్ కన్వీనర్ డోన్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజా పోరు యాత్ర కన్వీనర్ సందు వెంకటరమణ ఆధ్వర్యంలో ఈ రోజు ప్యాపిలి మండలం లోని బస్టాండ్ , చిళ్ళకట్ట కూడలి, కలచట్ల ఆటో స్టాండ్, యూనియన్ బ్యాంక్ కూడలి మరియు ప్యాపిలి పట్టణం ముఖ్య కూడళ్ళ లో ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు మన ప్రియతమ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ, 2047వ సంవత్సరం నాటికి భారతదేశం ను ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశం గా తీర్చిదిద్దడం కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. అలాగే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి కేంద్రంలోను, రాష్ట్రంలోను భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు డోన్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజా పోరు యాత్ర కో కన్వీనర్ ఒంటెద్దు బండి కిరణ్, బిజెపి ప్యాపిలి మండల అధ్యక్షులు దామోదర్ నాయుడు, బిజెపి ఓ.బి.సి మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ, బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున, ప్యాపిలి మండల నాయకులు సాయినాథ్, మద్దిలేటి మరియు బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగినది.

## మానవసేవ మాధవ సేవకు ఆదర్శం- ఆర్యవైశ్యులు





**బేతంచర్ల, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్):**

ఆర్యవైశ్యులు సమాజ సేవలో ఆదర్శంగా వుంటూ మానవ సేవ మాధవ సేవకు ఆదర్శప్రాయంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు,యువజన విభాగం ఏపీ అధ్యక్షులు శబరి వరప్రసాద్, నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు భవనాశి నాగ మహేష్ లు అన్నారు.బుధవారం పట్టణంలోని అమ్మవారిశాల ఆవరణంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆర్యవైశ్య సంఘము గౌరవ అధ్యక్షుడు గుండా గోపాల్,మండల అధ్యక్షుడు కందగడ్డల జనార్దన్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు విద్య వైద్య ఆర్థిక రాజకీయ రంగాలతో పాటు సేవ రంగాలలో రాణించి పలువురికి ఆదర్శంగా ఉండాలని,పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని,ఆర్యవైశ్యులలో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని కోరారు.అనంతరం నంద్యాల జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘాల సమాఖ్య ప్రథమ అధ్యక్షులు బొగ్గారపు ధనుంజయ,ప్రధాన కార్యదర్శి భీమిశెట్టిరాజేంద్ర,కార్యనిర్వాహణ అధ్యక్షులు కలికి వెంకటసతీష్,కోశాధికారి బచ్చు లక్ష్మీనారాయణ,లతోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు నాగ సుప్రజ,కార్యనిర్వాహక అధ్యక్షురాలు విజయలక్ష్మి,శ్యాంసుందర్ లాల్, శ్యామ్ సుందర్ గుప్తా,విష్ణు బల్లాని సూర్య, రాజేష్ కిషోర్ ప్రశాంత్,మట్టరాజేష్,మరియు పట్టణంలోని అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## విజ్ఞాన శాస్త్రం వికసించాలి





**పత్తికొండ, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

పత్తికొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ వైజ్ఞానిక దినోత్సవం ఘనంగ నిర్వహించారు.మొదట ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంభ విజ్ఞాన శాస్త్ర నిపుణులు సివి రామన్ చిత్ర పటానికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా భ్రమరాంబ మాట్లాడుతూ అజ్ఞానతిమిరాలను తరిమే విజ్ఞాన జ్యోతులు వెలగాలంటే ప్రపంచంలో విజ్ఞాన శాస్త్రము మరింత వికసించాలి అన్నారు.ఎందరో మహా మహుల మేధస్సు ప్రతి ఫలాలే శాస్త్రీయ విజ్ఞానం అన్నారు. శాస్త్రీయ విజ్ఞానమే ప్రగతికి సోపానం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ యుపాధ్యాయిని బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 1తారీకు నుంచి అక్కడే జనరల్ ఓపీలు చూడబడును : హనీఫ్



**డోన్, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు పత్రిక సమావేశం ఏర్పాటు చేసిన సూపరిండెంట్ ఎస్ఎండి హనీఫ్ మాట్లాడుతూ పట్టణ శివారులోని సాంజో స్కూల్ దగ్గర వున్నా హాస్పిటల్ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో వంద పడకల నూతన భవనం నిర్మాణం చేపట్టి ఇటీవల ప్రారంభోత్సవం జరిగిన సందర్భంగా మార్చి ఒకటో తారీఖు నుంచి మూడు వారాల పాటు జనరల్ ఓపీలు అనగా జ్వరము, దగ్గు, జలుబు, పంటి, కంటికి సంబంధించిన తదితర చిన్న సమస్యలు ఎదుర్కొంటున్న పేషెంట్లుకు 100 పడకల ఏరియా హాస్పిటల్ నందు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చూడబడునని అలాగే కొద్ది రోజుల వరకు సిజరియన్లు, సర్జరీలు డోన్ పట్టణం పాతపేటలోని ఏరియా హాస్పిటల్ నందే నిర్వహించబడునని తెలియజేశారు. ఈ సమావేశంలో డాక్టర్ శశి కుమార్, డాక్టర్ భవాని, ముజుమిల్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్నేషనల్ వేబినర్ కార్యక్రమం



**పత్తికొండ, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ వేబినర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమెరికాకు చెందిన అరిజోనా స్టేట్ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ సాయి కృష్ణ అంగారక గ్రహం పై వాతావరణ పరిశోధనలు వర్చువల్ విధానంలో ప్రసంగించారు. కార్యక్రమంలో కళాశాల భౌతిక శాస్త్ర విభాగాధిపతి సాయి శశిధర్, అధ్యాపకులు రామకృష్ణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా సైన్స్ డే




**డోన్, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్, ఆర్టీవో క్రాంతి కుమార్, సిఐ ప్రవీణ్ కుమార్,ఎస్సై శరత్ కుమార్, డాక్టర్ సుంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని.విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కన్నుల పండుగగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహొత్సవం





**పత్తికొండ, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల 75వ రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ అర్చకులు కమిటీ నిర్వాహకులు ప్రయత్నాలు చేస్తున్నారు. రథోత్సవాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంపూర్ణమైన ఏర్పాట్లను చేయడంలో నిర్వాహకులు నిమగ్నమయ్యారు. బుదవారం కర్నూలు జిల్లాలోని నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలో తేరుబజార్లో వెలిసిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల కన్నుల పండుగగా జరగడంతో ప్రజల ఆనందం వ్యక్తం చేశారు. దేవాలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మయ్య ఆచారి మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి జరుగుతున్న పద్ధతి ప్రకారం ఉదయం కళ్యాణోత్సవానికి ముందు మంగళ వాయిద్యాలతో గంగ తీసుకుని వచ్చి స్వామి వారికి గంగాభిషేకం తర్వాత పంచామృత అభిషేకం నిర్వహిస్తారని తెలిపారు. మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలు మధ్య స్వామి వారి కళ్యాణోత్సవం జరిగిందని తెలిపారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గం సమయంలో ప్రభ ఊరేగింపు ఉంటుంది అన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు పంచ కలశ స్థాపన బ్రహ్మరథంగా హోమం బలిహరణం మధ్యాహ్నం 11:45 గంటలకు బ్రహ్మరథం సాయంత్రం 4 గంటలకు రథోత్సవం అత్యంత వైభవంగా జరుగు తుందని తెలియజేశారు. భక్తుల ఆనందోత్సవాల మధ్య కార్యక్రమాలు కొనసాగుతాయని ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మయ్య ఆచారి వివరించారు. పట్టణ ప్రజలు దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కార్యక్రమాలను విజయ వంతం చేయడానికి సహకరించాలని కోరారు.

## అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తా : కురువ రామస్వామి



**దేవనకొండ, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఆలూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని దేవనకొండ మండలం గుండ్లకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కురువ రామస్వామి బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ కాంగ్రెస్ ఆఫీసులో ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు ఫారం అందించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రత్యేక హోదా, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారం పై కృషి చేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు.

## ఎఫ్ఆర్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ సంబరాలు



**దేవనకొండ, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

మండల కేంద్రమైన దేవనకొండ ఎఫ్ఆర్ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం నాడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులు అందరూ తమ తమ సైన్స్ ఎగ్జిబిషన్లు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలు ప్లానెట్ సెల్,ఫొటోస్ ఇంతసిస్,చంద్రయాన్, ఫామ్ హౌస్,సోలార్ హౌస్,ఫైర్ అలారం,లంగ్స్, ఉమాసిస్ కిడ్నీ, నేచురల్ కంపాస్,మాగ్నెటిక్ పవర్,తదితర అంశాలను తీసుకొని ఉపాధ్యాయులు ఫిజికల్ స్కూల్ అసిస్టెంట్ స్రవంతి కుమారి, నాచురల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ బి. పాండురంగడు సహకారంతో వర్కింగ్, నాన్ వర్కింగ్ ప్రదర్శనలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిచ్చరప్ప కరస్పాండెంట్ రఘునాథ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సివి రామన్ ఎఫెక్ట్స్ పరిశోధన వల్ల ఆయనకు నోబెల్ బహుమతిని అందుకున్నారని ఆయన చిన్నతనం నుండే సైన్స్ పట్ల చాలా ఆసక్తి ఉండేదని వాటి పట్ల మక్కువ చూపే వారని అదే ఆయన ఉన్నత స్థితికి తీసుకువచ్చిందని చెప్పార మీరు కూడా సివి రామన్ ను ఆదర్శంగా తీసుకొని సైన్స్ పట్ల ఆసక్తి చూపుతో మీరు కూడా భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా తయారు కావాలని సూచించారు. సైన్స్ మానవుల అభివృద్ధికి, సమాజాభివృద్ధికి,దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అలాంటి సైన్స్ పట్ల విద్యార్థులు మరింత సైన్స్ సంబంధించిన విజ్ఞానాన్ని ఆర్జించాల్సిన అవసరం ఎంతైనా ఉందని,మీరందరూ భవిష్యత్తులో దేశ అభివృద్ధి కోసం దేశ భవిష్యత్తు కోసం పాటుపడాల్సిన విద్యార్థులు నేటి నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. అందుకోసం విద్యార్థులు వివిధ శాస్త్రాల అధ్యయనం చేయాలని చెప్పారు. విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో అభిలాష్ అభిలాష్ ,ప్రథమ బహుమతి ,తిమోతికి రెండవ బహుమతి, లాస్యకు మూడో బహుమతి, మన్సూర్ కు నాలుగవ బహుమతి, ఆయేషకు ఐదవ బహుమతిని, జూనియర్ వ్యాసరచన పోటీలు ప్రథమ బహుమతి లావణ్య కు, ద్వితీయ బహుమతి పూజితకు, మూడో బహుమతి మహీధర్ కు, నాలుగవ గోమతి, ఆయేషాకు ఐదవ బహుమతిని ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు.అలాగే భవిష్యత్తు పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కూడా బహుమతులు ప్రధానం చేశారు. సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులందరూ కూడా బహుమతులను ఉచ్చిరప్ప,కరస్పాండెంట్ రఘునాథ్ అందజేశారు. అలాగే ఈ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయులు గోపాల్.ప్రకాష్, శ్రావణి,లక్ష్మి, స్రవంతి కుమారి పాండురంగడు, రంగస్వామి, ఎస్ఎం భాష తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరిన్ని వైజ్ఞానిక అద్భుతాలు సాధించాలి

● కొత్తపల్లి సత్యనారాయణ



**పత్తికొండ, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

పత్తికొండ పట్టణంలోని శాంతి టాలెంట్ స్కూల్లో నేడు జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సత్య నారాయణ పాల్గొని ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సివి.రామన్ ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని శాస్త్ర సాంకతిక రంగాలలో మరిన్ని పరిశోధనలు చేసి ప్రపంచ వైజ్ఞానిక రంగంలో మరిన్ని కీర్తి భావుటాలను ఎగురవేసి భారత దేశపు ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలని ఆయన సూచించారు. శాస్త్రీయ విజ్ఞానంలో మరిన్ని అద్భుతాలు సాధించి ఇండియాను ప్రగతి పథంలో నడిపించాలి అన్నారు.మూఢవిశ్వాసాలకు స్వస్తి చెప్పి విజ్ఞాన కుసుమాలు వికసింప చేయాలి అన్నారు.నేడు మానవుడు సౌకర్యవంతమైన జీవితం అనుభవిస్తున్నాడు అంటే అందుకు శాస్త్ర వేత్తలే కారణం అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్లు నాగరాజు,రహంతుల్లా,నబీ, మహబూబి,ఈశ్వరి,రేష్మ,శాంతి,శ్రావణి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అనేక సైన్స్ నమూనాలను ప్రదర్శించి వివరించారు.

## డోన్ పట్టణంలో ఘనంగా టైలర్స్ డే




**డోన్, ఫిబ్రవరి 28(పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ పట్టణము లో ప్రపంచం టైలర్స్ డే సందర్భంగా పట్టణం పాత బస్టాండ్ సమైక్యంద్ర కట్ట కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్ర పటానికి టైలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృత్తిపరంగా మరింత అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వ సహాయ సౌకర్యాలు అందించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ మల్లికార్జున వైస్ ప్రెసిడెంట్ రాఘువేంద్ర సెక్రెటరీ ఇస్మాయిల్ టైలర్లు పాల్గొన్నారు.

## టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ టైలర్స్ డే సెలబ్రేషన్స్




**నంద్యాల, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

ఫిబ్రవరి 28వ తేదీన రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆడిటోరియంలో జరిగిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు , నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ వచ్చి ఉన్నారు టైలర్ల సమస్యలు విని వారికి కావలసిన టైలర్స్ కమ్యూనిటీ హాల్ కొరకు కచ్చితంగా 10 నుంచి 15 సెంట్లు స్థలాన్ని మీకు కెటా ఇస్తా అని హామీ ఇచ్చారు అదేవిధంగా టైలర్స్ సంబంధించిన 200 యునిట్లు కరెంటు ఫ్రీ 50 సంవత్సరాలు దాటిన టైలర్స్ ఫించన్లు, ఇంటి స్థలం, ప్రయత్నం చేస్తానన్నారు.మరియు టైలర్ డే కార్యక్రమంలో తల్లి తండ్రి లేని ఒక పేద మహిళకు కుట్టు మిషన్ ఫ్రీగా పంపిణీ చేయడం జరిగినది. ఈ మిషన్ కూడా ఫ్రీగా డొనేషన్ చేసిన దాత రాఘవేంద్ర ఎంటర్ప్రైజెస్ నంద్యాల వారు ఏ రవి గారు ఇచ్చారు. అదేవిధంగా నంద్యాల జిల్లా టైలర్స్ అసోసియేషన్ మరియు నంద్యాల టౌన్ టైలర్స్ అసోసియేషన్ వారి తరఫున పదిమందికి సీనియర్ సిటిజన్ కు సన్మానం చేయడమైనది. అదేవిధంగా 400 మంది టైలర్స్ సోదర సోదరీమణులు లందరికీ కూడా భోజనాలు ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చినవారు మాజీ మంత్రివర్యులు ప్రస్తుత నంద్యాల టిడిపి ఇన్చార్జ్ ఎన్ఎండి ఫరూక్, జిల్లా టాయిలెట్ అసోసియేషన్ అధ్యక్షులు డి.సుభాన్, గౌరవ అధ్యక్షులు షఫీ ఉల్లా, ఉపాధ్యక్షులు ఖాదర్, ప్రధాన కార్యదర్శి ఎస్కే హాసన్, ఖాన్, సత్తార్, షబ్బీర్, మరియు టౌన్ టైలర్స్ అధ్యక్షులు కే శేఖర్, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్ బేగం గారుప్రధాన కార్యదర్శి రవికుమార్, బి శ్రీనివాసులు, పి ఆనందరావు బసవరాజు, భీమశంకర్, ఎం ఫరూక్ ఓలాజర్,పెద్ద మద్దిలేటి, పి శ్రీనివాసులు, మహబూబ్ వలీ, ముఖ్తుంబాష ,అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుడి కుమారుడి పెళ్లికి హాజరైన సిఎం

**భీమవరం, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెద అమిరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించారు. రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్‌లో పాలకొల్లు వైఎస్సార్‌సీపీ నాయకులు గుణ్ణం నాగబాబు కుమారుడు సుభాష్ వివాహానికి సీఎం హాజరయ్యాడు. వరుడు గుణ్ణం సుభాష్, వధువు దీప్తిలను సీఎం జగన్ ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావు, ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాద్ రాజు, ఎమ్మెల్యేలు గ్రంధి శ్రీనివాస్, పుప్పాల వాసు బాబు, శ్రీ రంగనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

గురువారం । ఫిబ్రవరి । 29 । 2024

జనరల్ న్యూస్



# అహోబిలం పారవేట ఉత్సవాలకు ముస్తాబైన ఇస్కాన్ అహోబిలం






**రుద్రవరం, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

నేడు మండలంలోని హరినగరం సమీపంలో ఉన్న ఇస్కాన్ అహోబిలం ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి పారవేట ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్ట్ ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారవేట ఉత్సవాల చివరి మజిలీలో భాగంగా ఇస్కాన్ అహోబిలం హరినగరం దగ్గర నేడు సాయంత్రం 5 గంటలకు ఇస్కాన్ భక్త బృందం చే కీర్తనలు, 6 గంటలకు తులసి హారతి, 6, 15 నిమిషాలకు గౌర హారతి, ఆ6. 45 నిమిషాలకు నరసింహ కీర్తన, 7 గంటలకు అతిథులకు సత్కారము, భోజన ప్రసాదం, 7:30కు ముఖ్య అతిథుల చేత ప్రవచనాలు, 8:30 నిమిషాలకు రష్యా నుండి వచ్చిన ఇస్కాన్ భక్త బృందం చే కీర్తనలు భజనలు మరియు నృత్యం, 9 గంటలకు విజయ మ్యూజికల్ డాన్స్ అకాడమీ నెల్లూరు వారిచే సంస్కృతిక కార్యక్రమాలు, 12 30 నిమిషాలకు లక్ష్మీ నరసింహ స్వామికి స్వాగతం, 29వ తేదీ ఉదయం 4 గంటలకు ఉత్సవ మూర్తులకు మంగళహారతి 5 గంటలకు ఉత్సవ పల్లకి ప్రయాణం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# టీడీపీలో చేరిన ఆర్.యు జెఏసి చైర్మన్





**కర్నూలు, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

ఈరోజు మధ్యాహ్నం 1గంటకు రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ చైర్మన్ శ్రీరాములు విజయవాడలో ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగు దేశం పార్టీ నేత గౌరు వెంకట్ రెడ్డి నాయకత్వం లో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్నారు. ఇతను గత 14 సంవత్సరాల నుండి విద్యార్థి, యువజన నేతగా రాయలసీమ జిల్లాలో సుదీర్ఘ పోరాటం చేశారు. 7 సంవత్సరాల నుండి రాయలసీమ వాదాన్ని బలంగా వినిపించిన నేత నేడు టీడీపీ కండువా కప్పుకోనున్నాడు. తన అనుచరులతో నిన్న రాత్రి విజయవాడకు చేరిన నేత. పాణ్యం నియోజకవర్గంలో భారీ ఎత్తున ఓట్లు ప్రభావితం చేయగల నేతగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో అన్ని వర్గాలతో సత్సంబంధాలు ఉన్న నేతగా గుర్తింపు. రాయలసీమ యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ఉమ్మడి నంద్యాల - కర్నూలు జిల్లా యువతతో - ఆయన వర్గంతో త్వరలో కర్నూలు వేదికగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

- కర్నూలు జన విజ్ఞాన వేదిక



**కర్నూలు, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని సిల్వర్ జూబ్లీ కళాశాల అధ్యాపకులు ఎస్ జె రవి ప్రకాష్, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బీ.డీ.సుధీర్ రాజు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం నగరంలోని బి క్యాంపులో స్థానిక ప్రభుత్వ ఐఏఎస్ఈ కళాశాలలో జాతీయ సైన్సు దినోత్సవం మరియు జె వి వి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధ్యాపకులు ఎస్.జె .రవి ప్రకాష్ మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బీ.డీ. సుధీర్ రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యార్థులకు సైన్సుతో కూడిన అవగాహన అంశాలను తెలియజేయడంలో విఫలమవుతున్నామన్నారు. విద్యార్థి దశనుండే వారికి సైన్సు అంశాలపై తెలియజేయాలన్నారు. శాస్త్రీయ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కేవీ మధుసూదన్, నాగలక్ష్మి, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.


# బ్రహ్మముహూర్తమే మేలు ! (ఆధ్యాత్మికం)

**తిరుమల, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

బ్రహ్మ ముహూర్తం లేదా బ్రాహ్మీ ముహూర్తం అన్నది మన సంస్కృతిలో బాగా ప్రాచర్యం కలిగిన అంశం. దీనికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. కశ్యప బ్రహ్మ, వినతల తనయుడు అనూరుడు. సూర్యుని సారథిగా తన పుత్రున్ని చూడాలన్న కోరికతో వినత తన అండం ముందుగా పగులగొట్టి సగం శరీరం ఉన్న అనూరుడిని బయటకు తెచ్చింది. బ్రహ్మ దేవుడు అనూరుడిని ,సూర్యునికి సారథిగా నియమించి , నీవు భూలోకంలో మొదటగా కనిపించిన కాలాన్నే బ్రహ్మ ముహూర్తం అంటారు. ఈ సమయంలో గ్రహాలు,నక్షత్రాలు ఎటువంటి చెడు చేయలేవని వరమిచ్చాడు. ఒక పనిని ప్రారంభించడానికి ఒక సమయాన్ని అనుకొంటూ ఉంటాం. అలా నిర్ణయించుకున్న సమయాన్ని ముహూర్తం అంటారు. ఏదైనా ఒక పని చేయాలనుకోన్నప్పుడు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ఒక మంచి సమయాన్ని చూసుకొని దానిని మంచి ముహూర్తంగా నిర్ణఇస్తారు. తెల్లవారుజామును సూర్యోదయానికి ముందు ఉన్న కాలం మంచి ముహూర్తం అంటారు. తెల్లవారుజామును రెండు భాగాలుగా విభజించారు. తెల్లవారుజామున రెండు ఘడియల ముందు కాలాన్ని 48 నిమిషముల ముందు కాలాన్ని ఆసురీ ముహూర్తం అని ఆసురీ ముహూర్తానికి ముందు 48 నిమిషముల ముందు కాలాన్ని బ్రహ్మ ముహూర్తం అంటారు. ప్రతి దినం బ్రహ్మ ముహూర్తమున ప్రారంభించిన పనులు నిర్విరామంగా, ఎటువంటి ఆటంకము లేకుండా జరుగుతాయంటారు. ఎక్కువమంది నూతన గృహప్రవేశంనకు ఈ సమయాన్ని ఎన్నుకుంటారు. ఈ సమయంలో పనులో చేస్తే మన మేధస్సుకు, భగవంతుని ఆశీస్సులు తోడవుతాయని అంటారు. ఆ సమయం ప్రశాంతంగా ఉంటుంది. సత్వగుణ ఆవిర్భావానికి అనుకూలంగా ఉంటుంది. రోజూ ఆ సమయంలో నిద్ర లేవడం ఉత్తమం. ధ్యానానికి, చదువుకోవడానికి ఆ రోజు చేయవలసిన సత్కార్యాలను నిర్ణయించుకోవడానికి అది ఉత్తమ కాలం. బ్రహ్మ ముహూర్తంలో ప్రారంబించాబోయే పనికి తిధి, వార, నక్షత్ర, దుర్ముహూర్తములను చూసుకోవలసిన పని లేదు. మంచి పని చేయాల్సివచ్చినా , లేదా కొత్త గా ఏదైనా కొనిగోలు చేసి ఉపయోగించాల్సి వచ్చినా , ఆటంకాలు కలుగుతాయేమో అన్న సందేహం లేకుండా ప్రారంభించవచ్చు.

# మార్చి 3వ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో జాప్యం తగదు
- రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ





**నంద్యాల/రుద్రవరం, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

మార్చి 3వ తేదీన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో జాప్యం చేయవద్దని జిల్లా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సేవలు అందించాలన్నారు. అలాగే రుద్రవరం, ఆర్ నాగులవరం గ్రామాలలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ నిర్లక్ష్యం చేస్తున్నారని సిబ్బందిపై మండిపడ్డారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా ముగిసిన అహోబిలం పారువేట ఉత్సవాలు

- ముగింపు రోజున ప్రముఖుల పూజా కార్యక్రమాలు

**నంద్యాల/రుద్రవరం, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**







శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలలో చివరి రోజున రుద్రవరంలో ఘనంగా బుధవారం నాడు ముగిశాయి. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తరపున రాష్ట్ర దేవాదాయ కమిషనర్ అనిల్ కుమార్, అలంపూర్ జోగులాంబ దేవాలయం కార్యనిర్వహణ అధికారి పురంధర్ కుమార్, కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి, పారువేట ఉత్సవ పల్లకిలో కొలువుదీరిన జ్వాల నరసింహ, ప్రహ్లోద వరద స్వాములకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహోబిలం దేవస్థాన ప్రధాన అర్చకులు రమేష్, ఉప అర్చకులు మధు, సతీష్, సేతురామన్, ముందుగా తెలంగాణ ప్రభుత్వం తరపున పంపిన పట్టు వస్త్రాలను ఉత్సవమూర్తులకు సమర్పించారు. అలాగే కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతికి అహోబిలం దేవస్థానం తరపున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే తెలంగాణ రాష్ట్రం తరపున వచ్చిన అధికారులను ఘనంగా సన్మానించి లక్ష్మీ నరసింహ స్వామి చిత్రపటాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీపతి నాయుడు, పలువురు నాయకులు, గ్రామ పెద్దలు అధికారులు అహోబిల దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రంగురంగుల నీళ్లు కుళాయిల ద్వారా అందించే ఏకైక ఎమ్మెల్యే మన రాచమల్లు





- పొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ జివి. ప్రవీణ్ కుమార్ రెడ్డి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**

బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గారెంటీ కార్యక్రమంలో భాగంగా వైఎంఆర్ కాలనీలో గడపగడపకు వెళ్లి తెలుగుదేశం పార్టీ ఆరు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వైఎంఆర్ కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు జబీవుల్లా, పొద్దుటూరు రూరల్ మండలం కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ కౌన్సిలర్ సీతారాం రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, టిఎన్టియుసి పట్టణ అధ్యక్షుడు తమ్మిశెట్టి సురేంద్ర, పొద్దుటూరు పట్టణ వాణిజ్య విభాగ అధ్యక్షుడు మిట్ట బాలచరణ్ కుమార్, 37 వ వార్డు పొట్టి పాటి గంగాధర్, 35 వ వార్డు నాగ సుబ్బరాయుడు, ద్వారకా నగర్ కిట్టు, అంగడి శ్రీనివాసులరెడ్డి, నంగునూరు పల్లె రామకృష్ణ ,ఆచార్య కాలనీ వీర ప్రతాపరెడ్డి ,బండారు గుర్రప్ప ,చౌటపల్లి శివ నరసింహులు, 33 వ వార్డు ఉస్మాన్, బొమ్మిరెడ్డి ప్రసాద్,బూసా నాగేష్ రెడ్డి, పోలు సురేంద్రారెడ్డి, నాగ మునిరెడ్డి,తంగపట్నంజయరామకృష్ణారెడ్డి, బాబు హరీశ్వర్ రెడ్డి, సోమరా రాజారెడ్డి, ముదిరెడ్డి రామ్మోహన్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గూడెంలలో గుప్పు మంటున్న గుడుంబా..మొక్కు బడిగా అబ్కారి శాఖ

ప్రతి రెండేళ్లకు ఒక సారి వచ్చే మేడారం మహా జాతరకి తెల్ల బంగారంగా పిలువబడే తెల్ల బెల్లం ని మొక్కు గా మొక్కుకొని తులా భారం గా బెల్లం ని అమ్మ వార్లకు సమర్పిస్తారు. ఇలా ఈ మేడారం జాతర రెండు ఏళ్లకు ఒకసారి వస్తుంది కావున భక్తులు పెద్ద ఎత్తునా బెల్లం ని సమర్పిస్తారు. ఈ జాతరని అదనుగా చేసుకొని కొందరు అక్రమ బెల్లం వ్యాపారాలు గోదాం లలో, మరియు ఊరి చివర వున్న ఇండ్లలో, పాడు పడ్డ ఇండ్లలో అక్రమ వ్యాపారులుటన్నుల కొద్దీ, క్వింటాల కొద్దీ, బెల్లంని అక్రమంగా నిల్వ చేసినా అధికారులు అటు వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులా నిర్లక్షమే అక్రమ వ్యాపారలకు వరం గా మారింది అని ప్రజా సంఘాలు ఆరోపిస్తునాయి. గ్రామ స్థాయి నుండీ మొదలు పెడితే జిల్లా స్థాయి వరకు గోదాం లలో, ఊరు చివర పాడు పడ్డ రూమ్ లలో, పంట పొలాల్లో, క్వింటాళ్ల కొద్దీ,టన్నుల కొద్దీ బెల్లంనిల్వ వున్న ఏ మాత్రం పట్టింపు లేకుండా వున్న అధికారులు. గ్రామాలలో మధ్య రాత్రి మొదలుకొని తెల్ల వారు జామున అయిదు గంటల వరకు జోరుగా నడుస్తున్న అక్రమ దందా నీ ఆపలేని స్థితిలో అదికారులు.

**గూడెంలలో గుప్పు మంటున్న గుడుంబా..**

మేడారం జాతర కు మొదలుకొని బెల్లం నీ అధికంగా కొనుగోలు చేసి తండాలో నిల్వ చేసారు. అన్ని తెలిసినా అదికారులు రారు... ఆపరు.....? తండాలో టన్నుల కొద్ది నిల్వ వుంచిన బెల్లం నీ గుట్టు చప్పుడు కాకుండా మధ్య రాత్రి సమయాన ఉదయం సమయాన గుడుంబా యదేచ్చగా కొనసాగుతున్న అధికారుల మౌనం వెనుక వున్న మర్మం ఏంటో ఆని గుడుంబా కి బానిస అయిన కుటుంబాలు పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తున్నాయి.

**మెరుపు దాడులు...**

నిత్యం గుడంబాకి అలవాటు పడిన వ్యక్తులు విచక్షణ రహితంగా ప్రవర్తిస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా గుడుంబా వలలో పడి చిన్న బిన్నం అవుతున్నా తండాలో కుటుంబాలు ఎన్నో.. దాడులు దాగుడు మూతలు లాగా వున్నాయి అని మొక్కు బడిగా వున్నాయి అని మెరుపు దాడులు గా వున్నాయి అని ప్రజా సంఘాలు, ప్రజలు, మేదావులు పెద్ద ఎత్తున ఆరోపణలు, విమర్శలు, వెల్లువెత్తున్నాయి సంబంధిత శాఖ పై..

**- బీరవెల్లీ అవినాష్, ఎంఏ, ఏంసీజె(జర్నలిజం) జర్నలిస్ట్.**

## గౌరవ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నమస్కారం!

**శ్రీరంగాపూర్ /వనపర్తి, ఫిబ్రవరి 28 (పీపుల్స్ మోటివేషన్) :**



శ్రీరంగాపూర్ మండల పరిధిలోని అందరు అనుబంద అధ్యక్షులు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు ,పట్టణ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరికీ సర్పంచులు ప్రజాప్రతినిధులందరికీ పేరుపేరునా నమస్కారం. 29వ తేదీ నాడు ఉదయం 7 గంటల లోపు నాటి ప్రగతి భవన్ నేటి ప్రజాభవన్లో ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రివర్యులు జిల్లెల చిన్నారెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సమయాన తమరు అందరు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా శ్రీరంగాపూర్ మండల పరిధిలోని పెద్దలందరికీ మనవి చేయడం జరుగుతుంది.

## వైకాపాలో చేరిన మాజీమంత్రి గొల్లపల్లి

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగు దేశం పార్టీకి భారీ షాక్ తగిలింది. పార్టీని వీడిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు.. వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమక్షంలో సూర్యారావు వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. అయితే.. టీడీపీలో నిబద్ధతతో పని చేసిన తనని మెడబట్టుకుని గెంటేశారని మీడియా ముందు సూర్యారావు వాపోయారు. నిబద్ధతతో పని చేసిన నన్ను టీడీపీ దారుణంగా అవమానించింది. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నా పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఉంటే ఉండు.. పోతే పో అన్నట్లు చూశారు. అధికారం కోసం చంద్రబాబు మౌన మునిగా మారారు. లోకేష్ దుర్మార్గపు రీతిలో ఆ పార్టీని నడిపిస్తున్నాడు. ఆ బాధలో ఉన్న నన్ను సీఎం జగన్ అక్కున చేర్చుకున్నారు. చంద్రబాబు నన్ను మెడపట్టుకుని బయటకు గెంటారు. జగన్ నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ కోసం శాయశక్తుల పని చేస్తా.. అని సూర్యారావు చెప్పారు. మాజీ మంత్రి సూర్యారావుతో పాటు పి.గన్నవరం టీడీపీ నేత నేలపూడి స్టాలిన్ బాబు కూడా వైఎస్సార్‌సీపీ లో చేరారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్.. ఎంపీ మిథున్‌రెడ్డి, విజయవాడ ఎంపీ కేశినేని నాని పాల్గొన్నారు. అంతకు ముందు.. చంద్రబాబుకు రాజీనామాతో పాటు ఓ బహిరంగ లేఖ రాశారాయన. పొత్తులో భాగంగా.. తన ఆత్మగౌరవాన్ని చంద్రబాబు దెబ్బతీసినందునే రాజీనామా చేస్తున్నట్లు రాజీనామాకు కారణంగా వెల్లడించారు గొల్లపల్లి. ఆ వెంటనే సీఎం క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లిన ఆయన్ని ఎంపీలు మిథున్‌రెడ్డి, కేశినేని నానిలు వెంటపెట్టుకుని సీఎం జగన్ చెంతకు తీసుకెళ్లారు. గొల్లపల్లి 2004లో తొలిసారి గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. వైఎస్ కేబినెట్‌లో చిన్న పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేశారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం
- వైఎస్సార్ రైతు భరోసా పెట్టువబడి సాయం జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**



రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం అని సిఎం జగన్ అన్నారు. వరుసగా ఐదో ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్లకు గాను అర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మొత్తం 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ చేస్తున్నామని అన్నారు. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూముల సాగు రైతులకు సాయం. 57 నెల్లలో రైతు భరోసా కింద అందించిన మొత్తం రూ.34,288 కోట్లు. మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా రూ.17,500 ఇస్తున్నామని అన్నారు. మన ప్రభుత్వం వేసిన ప్రతీ అడుగూ కూడా రైతులు, రైతు కూలీలు బాగుండాలని వేశాం. క్రమం తప్పకుండా వైయస్సార్ రైతు భరోసా కింద సహాయాన్ని అందించాం. పెట్టుబడి సహాయంగా, రైతన్నకు దన్నుగా ఇది అందించాం. రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతులన్నకున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70 శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యింది. పేద రైతుల పక్షపాత ప్రభుత్వం మనది, దీనికి నేను గర్వపడుతున్నాను. సున్నా వడ్డీ కింద కూడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం.ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదలచేస్తున్న మొత్తం రూ.1,294.38 కోట్లు అందించాం. ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాం. ప్రతీ పథకం దాదాపుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ.12500 బదులు వేయి పెంచి రూ.13500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ.67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనది. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగాము. ప్రతీ సందర్భంలోనూ వారికి తోడుగా నిలిచామని అన్నారు. 9 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ.45వేల మేర మేలు జరుగుతుంది. ఏడాదికి దాదాపుగా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతుల తరఫున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం మనది. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున ఎప్పుడూ బీమా ప్రీమియం చెల్లించలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. రైతులకు ఎక్కడ కష్టం వచ్చినా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. కేవలం ఈ ఐదేళ్లలో మాత్రమే ఇలా జరిగింది. ఇదొక విప్లవాత్మక మార్పు. నష్టం నుంచి రైతు తట్టుకుని నిలబడి తిరిగి పంటలు వేసుకునే పరిస్థితి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విప్లవాత్మక చర్యగా దీన్ని అమలు చేసింది. గ్రామస్థాయి లో రైతు భరోసా కేంద్రాలను పెట్టాం. అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను రైతుకోసం పెట్టాం. రైతులకు ఇ-క్రాప్ చేస్తూ అన్నిరకాలుగా ఆదుకుంటున్నాం. విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ కూడా రైతులను చేయిపట్టుకుని నడిపించాం. ఈ ఐదేళ్లకాలంలో మాత్రమే ఇలా జరిగింది. ఆక్వా రైతులకు రూ.1.5కే కరెంటు ఇస్తూ ఆదుకున్నాం. ఆక్వాజోన్లలో ఉన్న ఆక్వారైతులకు తోడుగా నిలిచాం. పాల సేకరణలో కూడా రైతులకు తోడుగా నిలిచాం. రూ.10-20ల వరకూ రైతులకు అధిక ధరలు వచ్చాయి. పాలసేకరణలో ఈ ఐదేళ్ల కాలంలోనే రైతులకు రేట్లు పెరిగాయి. సహకార రంగంలోనే దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన అమూల్‌ను తీసుకు వచ్చి ఈ రంగంలో పోటీని పెంచాం. తద్వారా రైతులకు మేలు జరిగింది. 100 సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగింది. అప్పటినుంచి రికార్డులు అప్‌డేట్ కాకపోవడం, సబ్ డివిజన్లు జరక్కపోవడం జరిగింది. వివాదాలకు చెక్‌పడుతూ సమగ్ర సర్వే చేపట్టాం. రికార్డులను అప్‌డేట్ చేస్తూ రిజిస్ట్రేషన్ సేవలను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. 34.77 లక్షల ఎకరాల మీద పూర్తి హక్కులను రైతులకు, పేదలకు కల్పించాం. గతానికి, ఈ ఐదేళ్ల కాలానికి తేడా గమనించాలని కోరుతున్నాను. 87,612 కోట్ల రూపాయలు రైతుల రుణాలు మాఫీచేస్తామని చంద్రబాబు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం రావాలంటే బాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. దీంతో రైతులు నమ్మి అధికారం ఇస్తే.. దారుణంగా మోసం చేశారు. బేషరుతుగా రుణాలు మాఫీచేస్తానని చెప్పి చివరకు రుణమాఫీ పత్రాలు ఇచ్చి మోసం చేశారు. చివరకు సున్నా వడ్డీ పథకాన్ని కూడా ఎగొట్టారు. చివరకు మన ప్రభుత్వమే చెల్లించింది. బాబు హయాంలో రైతన్నలు కట్టిన వడ్డీలు, చక్రవడ్డీలే ఏడాదికి దాదాపు రూ.5-6 వేల కోట్లు. అంత దారుణంగా చంద్రబాబు గతంలో మోసం చేశారు. మనం ఈ ఐదేళ్లలో వైయస్సార్ రైతు భరోసా కింద రూ.34వేల కోట్లు ఇచ్చాం. ధాన్యం కొనుగోలుకోసం రూ.65 కోట్లు ఖర్చు చేశాం. ఇదికాక రూ.1.2 లక్షల కోట్లు రైతున్నలకు వివిధ పథకాలు ద్వారా అందించాం అని సిఎం అన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

గురువారం । ఫిబ్రవరి । 29 । 2024



# రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ హవా..

- **క్రాస్ ఓటింగ్‌తో ఖంగుతిన్న ప్రతిపక్షాలు**
- **10 స్థానాలను కైవసం చేసుకున్న బీజేపీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

దేశవ్యాప్తంగా 15 స్థానాలకు మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ 10 స్థానాలను కైవసం చేసుకుంది. మిగిలిన ఐదింటిలో కాంగ్రెస్‌కు 3, సమాజ్ వాదిపార్టీకి 2 స్థానాలు లభించాయి. ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగి ఫలితాలు తారుమారు అయ్యాయి. ముఖ్యంగా హిమాచల్‌ప్రదేశ్ కౌంటింగ్ ప్రక్రియలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇక్కడి ఫలితం టై కావడంతో ఎన్నికల అధికారులు డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థిని విజయం వరించడంతో కాంగ్రెస్ ఖంగుతింది. ఈ ఓటమి ఆపార్టీ అధికార పీఠానికి ఎసరు పెట్టే అవకాశం లేకపోలేదు. ఇక యూపీలో 10 స్థానాలకుగాను 8 స్థానాలను బీజేపీ కైవసం చేసుకోగా సమాజ్ వాదీ పార్టీ 2 స్థానాలలో విజయం సాధించింది. ఇక్కడ కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్టు ఆరోపణలు వచ్చాయి. కర్ణాటక మినహా, యూపీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పెద్దెత్తున జరిగింది. బీజేపీ ఎత్తుగడల ముందు సమాజ్‌వాదిపార్టీ,కాంగ్రెస్‌లు బోల్తా పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేసిందన్న ఓటమి పాలైన పార్టీలు దుమ్మెత్తిపోశాయి. సీఆర్పీఎఫ్ బలగాలతో తమ శాసన సభ్యులను బీజేపీ కిడ్నాప్ చేసి క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిందని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు చేసిన ఆరోపణలతో క్రాస్ ఓటింగ్ ఏస్థాయిలో జరిగిందో అర్థమవుతోంది. పాలకపక్షమైన కాంగ్రెస్‌కు శాసనసభలో కావాల్సినంత బలమున్నప్పటికీ నిన్న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి ఓటమి పాలయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీకి అనుకూలంగా క్రాస్ ఓటింగ్ చేశారు. వీరితో పాటు మరో ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బీజేపీకి తోడుకావడంతో ఆ పార్టీ అభ్యర్థి గెలుపు సాధ్యమైంది. ఇక్కడ బీజేపీ, కాంగ్రెస్‌లకు చెరో 34 ఓట్లు రావడంతో డ్రా తీశారు. ఈ డ్రాలో బీజేపీ అభ్యర్థి హర్ష మహాజన్ విజయం సాధించడంతో ఉత్కంఠకు తెరపడింది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమిపాలవ్వడంతో ఆ పార్టీపై రేపు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ పావులు కదుపుతోంది. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైనందున హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖవిందర్ సింగ్ సుఖు తక్షణం రాజీనామా చేయాలని మాజీ సీఎం, బీజేపీ నేత జైరాం ఠాకూర్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెజారిటీ కోల్పోయిందని ఆయన అన్నారు. తమపార్టీ బలం 25కు పెరిగిందని ఠాకూర్ ఈసందర్భంగా వెల్లడించారు.కాంగ్రెస్ పరాజయానికి సీఎం సుఖు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. ఇదిలావుండగా, కాంగ్రెస్ ఓటమితో బలంపుంజుకున్న బీజేపీ రేపు శాసనసభలో అవిశ్వాస తీర్మానం పెట్టే యోచనలో ఉంది. అదే జరిగితే కాంగ్రెస్ అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాలలో ఒకదాన్ని కోల్పోయే పరిస్థితి దాపురించవచ్చు. మరికొద్ది నెలల్లో 56 మంది రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం వాటి భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిలో 41 స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 15 స్థానాలకు మంగళవారం ఎన్నికలు జరిగాయి.కర్ణాటక, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ మూడు రాష్ట్రాలకు సంబంధించి జరిగిన ఈ ఎన్నికల్లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు పోలింగ్ పూర్తి కాగా, 5గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభించారు. కర్ణాటకలో తొలి ఫలితాలు వెల్లడయ్యాయి.అక్కడ కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయం సాధించగా, బీజేపీ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. ఇక్కడ బీజేపీ పాచికలు పారలేదని, ప్రజాస్వామ్యమే గెలిచిందని కాంగ్రెస్ డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఎన్నికల ఫలితాల అనంతరం వ్యాఖ్యానించారు.

## ఈడీ ముందు హాజరుకావాల్సిందే

- **ఈడీ సమన్లకు వ్యక్తులు తప్పనిసరిగా హాజరుకావాలి**
- **సుప్రీం కీలక ఆదేశాలు జారీ**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

మనీలాండరింగ్ నిరోధక చట్టం (%పీఎంఎల్ఏ%) కింద సమన్లు పొందిన వ్యక్తులు కొనసాగుతున్న దర్యాప్తుకు సహకరించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరుకావాల్సిందేనని సుప్రీంకోర్టు మంగళవారం పేర్కొంది. తమిళనాడు ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమ ఇసుక తవ్వకాలపై ఆరోపణలను ఎదుర్కొంటున్న కలెక్టర్లను ఈడీ నుంచి కాపాడటానికి చేసిన ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ సందర్భంగా మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసిన సుప్రీంకోర్టు.. "సమన్‌లను గౌరవించడం, ప్రతిస్పందించడం అవసరం" అని పేర్కొంది. అక్రమ ఇసుక తవ్వకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న కలెక్టర్లను విచారణ చేయకుండా ఈడీని నిషేధించింది మద్రాస్ హైకోర్టు. దీంతో ఆ ఉత్తర్వులను తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం కలెక్టర్లుఈడీ నిర్దేశించిన తేదీలలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. "పీఎంఎల్ఏలోని సెక్షన్ 50 కింద ఈడీ సమన్లు జారీ చేసింది. చట్టం, ఈడీ విచారణ లేదా విచారణ సమయంలో వారి హాజరు అవసరమని భావిస్తే, సంబంధిత అధికారి ఎవరైనా.. ఆ వ్యక్తిని పిలిపించే అధికారం ఉందని స్పష్టంగా తెలియజేస్తుంది. జిల్లా కలెక్టర్లు, సమన్లు జారీ చేయబడిన వ్యక్తులు ఈ సమన్‌లను గౌరవించడం, వాటికి ప్రతిస్పందించడం తప్పనిసరి" అని న్యాయమూర్తులు బేలా ఎం త్రివేది, పంకజ్ మిథాల్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఈడి వంటి ఫెడరల్ ఏజెన్సీల సహాయంతో రాజకీయ ప్రత్యర్థులను కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతృత్వంలోని రాష్ట్రాలు ఆరోపిస్తున్న తరుణంలో కోర్టు ఈ ఆదేశం ఇవ్వడం గమనార్హం. సోమవారం, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ప్రశ్నించడానికి ఏడవ సారి ఈడీ సమన్లను దాటవేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఒక ప్రకటనలో, ఈ విషయం సబ్ జుడీస్ అయినందున కేజ్రీవాల్ ఈడీ ముందు హాజరుకావడం లేదని పేర్కొంది. సమన్లను ధిక్కరించినందుకు కేజ్రీవాల్‌పై ఈడీ ఢిల్లీ కోర్టులో ఫిర్యాదు చేసింది. కేసు విచారణ జరిగే మార్చి 16 వరకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకాకుండా కేజ్రీవాల్‌కు కోర్టు మినహాయింపు ఇచ్చింది.

## దేశం దీర్ఘకాలిక ప్రయోజనాలే బీజేపీ లక్ష్యం

- **కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

దేశం దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కట్టుబడి ప్రణాళికలు రూపొందించడం మా ప్రభుత్వం లక్ష్యం.. దేశ నిర్మాణం ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం.. బీజేపీ.. నాన్ బీజేపీ ప్రభుత్వాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి అని సూచించారు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. విశాఖలో క్లస్టర్ ప్రవాస్ యోజనలో భాగంగా జరిగిన మేధావుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ద్రవ్య లోటుతో ప్రపంచంలో అనేక దేశాలు అతలాకుతలం అవుతుంటే కరెంట్ డెఫ్ షీట్ లేని దేశంగా భారత్ అవిర్భవించింది.. ఖతార్ లో గూఢ చర్యం కేసులో చిక్కుకుని శిక్ష అనుభవిస్తున్న భారత మాజీ నేవీ అధికారులను సురక్షితంగా స్వదేశానికి రప్పించిన దౌత్య నీతి.. ప్రధాని కారణంగా సాధ్యం అయ్యిందన్నారు. ఉక్రెయిన్ యుద్ధంలో చిక్కుకున్న వేలాది మంది విద్యార్థులను స్వదేశానికి తెచ్చిన ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు.కేవలం రాజకీయాల కోసమే భారతీయ జనతాపార్టీ లేదు, దేశాన్ని ప్రపంచ అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోందన్నారు రాజ్‌నాథ్.. ట్రిపుల్ తలాక్, సివిల్ కామన్ కోడ్, అయోధ్య రామాలయం, ఆర్టికల్ 377 ద్వారా కాశ్మీర్ లో స్వేచ్ఛా వాయువులు లాంటి సాహసోపేత నిర్ణయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఇక, 2027 నాటికి ప్రపంచంలోనే భారత్ మూడో ఆర్థిక శక్తిగా నిలబడడంలో ఎలాంటి సందేహం లేదన్న ఆయన.. 2047 నాటికి ప్రపంచ ఆర్థిక శక్తిగా అవతరించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం అన్నారు. %ఖూ×% లావాదేవీల్లో భారత్ ప్రపంచంలో నెంబర్ 1గా ఉంది.. ఎన్నికలు, ప్రభుత్వం ఏర్పాటు కోసం పని చేస్తున్న ప్రభుత్వం బీజేపేది.. రాబోయే ఐదు %--% ఏడేళ్ల కాలంలో ప్రతీ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ ఏర్పాటు కాబోతున్నాయన్నారు.భారతీయ జనతా పార్టీ మతత్వ పార్టీ కాదు.. నికార్సైన సెక్యులర్ పార్టీగా ప్రపంచం గుర్తించిందన్నారు రాజ్‌నాథ్.. సౌత్, నార్త్ ఇండియా పేరుతో విభజన కోసం రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని దుయ్యబట్టారు.. భాష, ప్రాంతీయ వాదం పేరుతో సమగ్రతకు నష్టం కలిగించే చర్యలు అడ్డుకోవాలని సూచించారు. ఇక, ఆంధ్రప్రదేశ్ లో %దీజీూ% ఓట్ బ్యాంక్ పెరిగింది.. బీజేపీ ఒకరోజు అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. బీజేపీ ఉత్తరాది పార్టీ గనుక దక్షిణాదిలో పనేంటాని అడుగు తున్నారు. హిందీ మాట్లాడని రాష్ట్రాలలోనూ మేం అధికారంలో ఉన్నామని తెలిపారు. అనేక రాష్ట్రాలలో సెకండ్ ప్లేస్ బీజేపీదే.. కుటుంబ పాలన, అవినీతికి కాంగ్రెస్ పార్టీ అమ్మ లాంటిదని ఫైర్ అయ్యారు. రఫెల్ విమానాలను అడ్డుకునే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తే.. దేశీయ నైపుణ్యంతో అద్భుతమైన ఉత్పత్తిని సాధిస్తున్నాం అన్ని వెల్లడించారు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.

## కార్చిచ్చుల్లో చిక్కుకొన్న టెక్సాస్

**టెక్సాస్, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం కార్చిచ్చుల్లో చిక్కుకొంది. ఎండిన గడ్డికి గాలి తోడవ్వటంతో మంటలు శరవేగంగా వ్యాపిస్తున్నాయి. నివాసితులను ఖాళీ చేయమని అధికారులు ఆదేశించారు. టెక్సాస్ ఫారెస్ట్ సర్వీస్ ప్రకారం స్మోక్‌హౌస్ క్రీక్ ఫైర్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం మంటలు వ్యాపించాయి. ఈ మంటలు దాదాపు 200,000 ఎకరాలకు విస్ఫోటనం చెందాయి. తీవ్రమైన గాలులు, ఉష్ణోగ్రత, ఎండు గడ్డి ఈ మంటలకు ఆజ్యం పోశాయి. హెంఫిల్, రాబర్ట్స్ కౌంటీలలోని కొన్ని ప్రాంతాలలో మంటలు జనావాస ప్రాంతాలను ఆక్రమించాయి. దీంతో మంగళవారం మధ్యాహ్నం ప్రజలను అక్కడి నుంచి తరలించాలని ఆదేశించారు.

## కాపులకు సీట్లు కేటాయించాలి

- **కాపు ఉద్యమ జేఏసీ డిమాండ్**

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

విశాఖలో కాపు ఉద్యమ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన కాపు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. విశాఖ జిల్లా కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్ మాట్లాడుతూ, కాపులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాపు జాతి కోసం చిత్తశుద్ధితో పోరాటం చేసామని.. ఎన్నికల సమయంలో తమ ఓట్లు మీకు కావాలి కాబట్టి తమ ఇబ్బందులు గుర్తించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను కోల్డ్ స్టోరేజ్ నుంచి బయటకు తీయాలని పేర్కొన్నారు. కాపు ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ముద్రగడ పద్మనాభంకు ఎవరు సముచిత స్థానం కలిపిస్తారో వారికి మద్దతిస్తామని తోట రాజీవ్ తెలిపారు.తమకు ఇచ్చిన పథకాలన్నీ కలిపి కాపులకు ఇంత ఇచ్చామని సీఎం జగన్ చెబుతున్నారని అన్నారు. అనేక కాపు భవనాలు ఇంకా పునాది దశలోనే ఉండిపోయాయని.. జిల్లాల విభజన సమయంలో కాపు నాయకులు పేర్లు పెట్టాలని కోరితే ఒక్కపేరు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ప్రభుత్వాలు అయినా.. కాపుల సమస్యలపై దృష్టి పెట్టాలని అన్నారు. రాజకీయ పార్టీలు కాపుల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలని ఆయన కోరారు.కాపు జేఏసీ ఏ పార్టీకి అనుకూలం కాదని తోట రాజీవ్ తెలిపారు. జనాభా దామాషా ప్రకారం.. తమకు 27 శాతం సీట్లు కేటాయించాలని%శా% ఈ పరిస్థితి ఏ పార్టీలోను లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖలో ఒక్క సీటు కాపులకు ఇవ్వలేదని మండిపడ్డారు. కాపుల సమస్యలు పోరాటం చేసిన వారికి సీట్లు ఇవ్వాలన్నారు. కాపు కులాన్ని రాజకీయ నాయకులు కరివేపాకులా చూస్తున్నారని.. 2014లో ముద్రగడ పద్మనాభం సారథ్యంలో ఉద్యమం చేసి కాపులకు 5 శాతం రిజర్వేషన్ ఇస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని విశాఖ జిల్లా కాపునాడు అధ్యక్షులు తోట రాజీవ్ గుర్తు చేశారు.

## మా పొత్తు అధికారం కోసం కాదు..

**జనసేనాధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు**

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ కోసమే టీడీపీ-జనసేన పార్టీలు కలిశాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన ఆ పార్టీని ప్రజలు తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి ఎంతో కీలకమని, వైసీపా దొంగలపై టీడీపీ-జనసేన శ్రేణులు పోరాడాలని సూచించారు. తాడేపల్లిగూడెంలో నిర్వహించిన 'తెలుగు జన విజయకేతనం' ఉమ్మడి సభలో ఆయన మాట్లాడారు. తాడేపల్లిగూడెం సభ చరిత్ర తిరగరాసే సభ అని చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం జరుగుతున్న మొదటి ఎన్నికల ప్రచార సభ ఇదేనన్నారు. అహంకారంతో రాష్ట్రాన్ని చేసిన వారిని తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్రానికి కీలకమని అందుకే రెండు పార్టీలు కలిసి బరిలో దిగబోతున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసింది రాష్ట్ర ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తు కోసమన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టడానికే తాను, పవన్ చేతులు కలిపామని చంద్రబాబు అన్నారు. ఈ రోజు టీడీపీ, జనసేనల పొత్తు తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం కోసమేనని అన్నారు. రాష్ట్రంలో ఒక వ్యక్తి అహంకారన్ని చూస్తూ ఉండలేమన్నారు. అందుకే ఈ పొత్తు ప్రజలు కోరుకున్న పొత్తు అన్నారు.2029కి విజన్ డ్యాక్యుమెంటు తయారు చేశామని చంద్రబాబు అన్నారు. హైదరాబాద్ కంటే మిన్నగా రాజధాని ఉండాలని అమరావతికి రూపకల్పన చేశామన్నారు. పోలవరం ద్వారా ప్రతి ఎకరాలకు నీళ్లుచ్చే సంకల్పంతో ముందుకెళ్లామన్నారు. కానీ రాష్ట్రంలో ఇప్పుడు సైకో పాలన ఉందన్నారు. ఏ సీఎం అయినా అభివృద్ధి పనులతో పాలన సాగిస్తారు కానీ.. జగన్ సీఎం అయ్యాక అరాచకాలతో పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని జగన్ అపహాస్యం చేశారని చంద్రబాబు అన్నారు. వైసీపీ వేధింపులు తట్టుకోలేక క్రికెటర్ హనుమ విహారీ పారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. సొంత చెల్లి మరో పార్టీలో చేరితో సోషల్ మీడియాలో వేధించారన్నారు. జగన్ మానసిక స్థితికి ఈ ఘటనలే నిదర్శనమని, అందుకే వైసీపీని చిత్తుగా ఓడించి సైకో నుంచి రాష్ట్రాన్ని విముక్తి కల్పించాలన్నారు. జగన్ గతంలో 25 ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామన్నారు? తెచ్చారా..? అని చంద్రబాబు ప్రశ్నించారు. కుప్పం ప్రాంతానికి నీళ్ల పేరిట జగన్ నాటకాలు వేశారన్నారు. ఒక్క రోజుల్లోనే అంతా సర్దుకొని పోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో లక్ష ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు.

## నెల్లూరులో పదికి పది స్థానాలు గెలుస్తాం

- **మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత నారాయణ**

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

నెల్లూరు జిల్లాలోని పదికి పది అసెంబ్లీ స్థానాలను గెలుస్తాం.. క్లీన్‌స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత నారాయణ.. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో సమావేశమైన ఆయన.. వచ్చే నెల రెండో తేదీన చంద్రబాబు నెల్లూరు పర్యటనపై చర్చించారు.. ఇక, ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన నారాయణ.. నెల్లూరులో పదికి పది స్థానాలు గెలుస్తాం.. క్లీన్ స్వీప్ చేస్తాం అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.. నెల్లూరు జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేతలే లేరన్న ఆయన.. వచ్చే నెల రెండో తేదీన జరిగే చంద్రబాబు టూర్‌లో.. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. తెలుగుదేశం పార్టీలో చేరుతారని వెల్లడించారు. జనసేనతో సీట్ల సర్దుబాటు చంద్రబాబు %--% పవన్ కళ్యాణ్ చర్చించుకుంటున్నారు. నెల్లూరు జిల్లాలో జనసేనకు ఏ సీటు కేటాయిస్తారోననేది మాకు తెలియదన్నారు. సీట్ల విషయంలో చంద్రబాబు ఆదేశాలను పాటిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు.. బీజేపీతో కూడా చర్చలు జరుగుతున్నాయి.. త్వరలోనే చంద్రబాబు క్లారిటీ ఇస్తారని తెలిపారు మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత నారాయణ.కాగా, నెల్లూరులో మార్చి 2వ తేదీన టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటించనున్నారు.. ఇప్పటికే వీపీఆర్ కన్వెన్షన్‌లో ఏర్పాట్లని టీడీపీ నేతలు పరిశీలించారు. మార్చి 2వ తేదీన వీపీఆర్ కన్వెన్షన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు భారీ సమావేశం ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీ.. అక్కడే.. చంద్రబాబు సమక్షంలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆయన సతీమణి, టీటీడీ బోర్డు మెంబర్ ప్రశాంతి రెడ్డి.. టీడీపీ కండువా కప్పుకోనున్నారు.. కాగా, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం విదితమే.

## టీడీపీలో చేరనున్న లావు శ్రీకృష్ణ దేవరాయలు

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

పల్నాడు జిల్లా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు నిన్న వైసీపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. త్వరలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరనున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే నెల మొదటి వారంలో నరసరావుపేటలో జరిగే రా కదలి రా సభలో లావు శ్రీకృష్ణ దేవరాయలు టీడీపీలో చేరనున్నారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ జంగా కూడా టీడీపీలో చేరే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఈ క్రమంలో లావు శ్రీకృష్ణదేవరాయలు ఈరోజు సాయంత్రం చంద్రబాబు నివాసానికి వెళ్లారు. పార్టీలో చేరిక, నరసరావుపేట లోక్ సభ స్థానం నుంచి పోటీ, తదితర అంశాలపై ఆయన చంద్రబాబుతో చర్చిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా.. జంగా ఎక్కడి నుంచి పోటీ చేయాలనే అంశంపై కూడా చర్చించే అవకాశం ఉంది. మరోవైపు.. గురజాల, నరసరావుపేటలో జంగా కృష్ణమూర్తి పేర్లతో ఐవీఆర్ఎస్ సర్వే చేస్తుంది. ఇదిలా ఉంటే.. జేసీ పవన్ రెడ్డి చంద్రబాబును కలిశారు. ఆయన అనంతపురం లోక్ సభ స్థానాన్ని ఆశిస్తోన్న క్రమంలో చంద్రబాబుతో భేటీ అయ్యారు. కాగా.. అనంత లోక్ సభకు పోటీ చేయాల్సిందిగా ఇప్పటికే బీకే పార్థసారధికి చంద్రబాబు సూచించారు. ఈ క్రమంలో.. చంద్రబాబు జేసీకి పవన్ రెడ్డికి ఏం చెబుతారన్నది ఆసక్తిగా మారింది.

## ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట

**అమరావతి, ఫిబ్రవరి28(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీ హైకోర్టులో అమరావతి రైతులకు ఊరట లభించింది. రైతులకు ఇచ్చిన ప్లాట్లను రద్దు చేస్తూ జారీ చేసిన నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు గతంలో సీఆర్డీయే ప్లాట్లు ఇచ్చింది. ప్లాట్లను రద్దు చేస్తూ 862 మంది రైతులకు సీఆర్డీఏ, రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు.ప్లాట్ల రద్దు, సీఆర్‌డీఏ చట్టం, మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధమని నోటీసులను సవాల్ చేస్తూ పలువురు రైతులు హైకోర్టుకు వెళ్లారు. అయితే సీఆర్డీఏ చట్టంలో మార్పులు చేశామని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు, ఇంద్రనీల్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న న్యాయస్థానం.. కమిషనర్, డిప్యూటీ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులు చెల్లవని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నోటీసులు, ప్రొసీడింగ్స్ రద్దు చేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation




## మార్చి 1న వస్తోన్న చారి 111

'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజీ కీర్తీకుమార్ దర్శకత్వంలో అదితీ సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న విడుదలవుతోంది. అదితీ సోనీ మాట్లాడుతూ? నిర్మాతగా 'చారి 111' నా తొలి సినిమా. వైవిధ్యమైన కథతో తీసిన మంచి వినోదాత్మక చిత్రమిది. వెన్నెల కిశోర్ కామెడీని ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తారు' అన్నారు. మళ్ళీ మొదలైంది' సినిమా తర్వాత నేను చేసిన ద్వితీయ చిత్రం 'చారి 111'. ఇదొక స్పై యాక్షన్ కామెడీ జానర్ ఫిల్మ్ అన్నారు టీజీ కీర్తీకుమార్. ఈ సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఈ పాటని అద్భుతంగా రాయడానికి మూడు నెలల సమయం తీసుకున్నానని అన్నారు రామజోగయ్య శాస్త్రి. తెలుగులో నాకు తొలి చాన్స్ ఇచ్చిన యూనిట్‌కి థ్యాంక్స్ అన్నారు సంయుక్తా విశ్వనాథన్. ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం హ్యాపీగా ఉందని అన్నారు సైమన్ కె. కింగ్.

## గేమ్‌ఛేంజర్ విడుదలలో మరింత ఆలస్యం

ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెదిరింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నీకల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద పోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ అశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం. డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్ట్రీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.






## పోచర్ వెబ్‌సీరిస్ చూసి మహేశ్ బాబు ఎమోషనల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్'. ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మలయాళ నటులు నిమిషా సజయన్, రోషన్ మథ్యూ, దివ్యేంద్ర భట్టాచార్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు ఎమ్మీ అవార్డు విన్నర్ రిచీ మెహతా దర్శకత్వం వహించాడు. అమెజాన్ ప్రైమ్ లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఏనుగు దంతాల స్మగ్లింగ్‌తో పాటు, అడవుల్లో వన్య ప్రాణులపై దాడుల చేసే వారిపై ఈ సిరీస్ వచ్చింది. ఇక వారిని పట్టుకునేందుకు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, ఔఉక్ష కార్మికులు, లోకల్ పోలీసులు ఎం చేశారు అనేది ఈ సిరీస్ కథ.

## నటి అనుపమ పరమేవ్వరన్ ఆఫర్

### ఖడ్గమృగం తెచ్చి...నన్ను సొంతం చేసుకోండి

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com